www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450




# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక


NNTV TELANGANA నగర నిజం

| సంపుటి : 13 | సంచిక :344 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 3 మంగళవారం, మార్చి 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 344 | Rangareddy | Editor : Yela.Purushotham | 3 Tuesday, MARCH 2026 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## మాదిగలకు కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సీటు కేటాయించాలి

- లోక్ సభ సీట్లలో మాదిగలకు స్థానం కలిగించకపోతే వచ్చే ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పడం ఖాయం
- ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద నరసింహ మాదిగ
- వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ డిమాండ్




**వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 2(ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)** తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ అయిన రెండు రాజ్యసభ సీట్లలో కాంగ్రెస్ పార్టీ ఒకటి కచ్చితంగా మాదిగలకు కేటాయించాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ కళాశాల ప్రాంగణంలో సోమవారం నాడు ఎమ్మార్పీఎస్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి జాతీయ నాయకులు మంద నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, మాట్లాడు తూ.. ఈ ఏప్రిల్ నెలలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజ్యసభ సభ్యులు అభిషేక్ సింఘ్వి మరియు సురేష్ కుమార్ రెడ్డిల పదవి కాలం ముగియడంతో రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీలు ఏర్పడుతున్నాయని వాటి భర్తీకి ఫిబ్రవరి 26న నోటిఫికేషన్ విడుదల అయిందని ఈనెల 16న ఆ రెండిటికీ ఎన్నిక జరగనుందని అందులో ఒకటి తెలంగాణలో అత్యధిక జన సంఖ్య గల మాదిగలకు కచ్చితంగా కేటాయించాలని అన్నారు. తెలంగాణలో మూడు లోక్ సభ స్థానాలు ఎస్సీ రిజర్వుడు ఉంటే అందులో ఒక్కటి కూడా కాంగ్రెస్ పార్టీ మాదిగలకు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేసిందని ఈ రాజ్యసభ స్థానాలలోనైనా ఒకటికి మాదిగలకు కేటాయించి చిత్తశుద్ధి చాటుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల మాదిగలను మోసం చేసిన పార్టీలకు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి ఎన్నో సందర్భాలలో మాట్లాడుతూ మాదిగ జాతినా ఎదుగుదలకు ఎంతో సహకరించారని వారి పట్ల నేను చిత్తశుద్ధితో ఉంటానని ప్రగల్భాలు పలుకుతూ లోక్ సభ స్థానాలలో మాత్రం ఒక్కటి కూడా కాంగ్రెస్ పార్టీ మాదిగ జాతికి కేటాయించకుండా పార్లమెంటులో మాదిగలకు ప్రాతినిధ్యం లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నుండి లోక్ సభలో ముగ్గురు తన రెడ్డి కులస్తులు ఉన్నా కూడా ఖాళీ అయిన రాజ్యసభ సీట్లలో ఒకటి రెడ్డిలకు ఇవ్వడానికి సిద్ధపడుతున్నాడని ఆ స్వార్థపర ఆలోచన మానుకొని తను అన్యాయం చేసిన మాదిగ జాతికి రాజ్యసభలో సీటు కేటాయించి తన తప్పును సరిదిద్దుకోవాలని హితబు పలికారు.మునుపెన్నడు మాదిగ జాతికి పార్లమెంటులో అవకాశం లేని సందర్భం లేదని గత ప్రభుత్వాల హయాంలో ప్రతి సందర్భంలో పార్లమెంటులో మాదిగ ప్రాతినిధ్యం ఉన్నది కానీ రేవంత్ రెడ్డి హయాంలోనే మాదిగలకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. కనీసం ఈ రాజ్యసభలోనైనా సీటు ఇవ్వకుంటే రాబోయే ఎన్నికల్లో ఏ మొహం పెట్టుకొని మాదిగల వద్దకు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వస్తుందో చూస్తామని మాదిగల ఆవేదనకు, ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రంలో 40 సీట్లకు పైగా ఉన్న శాసనమండలిలో కూడా లేదని మాదిగలకు ఒక్క సీటు కూడా లేదని ఈ మధ్య కాంగ్రెస్ పార్టీ 5 ఎమ్మెల్సీ సీట్లను భర్తీ చేస్తే అందులో ఒకటి కూడా మాదిగలకు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేసిందని ఈ రాజ్యసభ సీట్లలో ఒకటి కేటాయించి నమో మాదిగలకు చేసిన మోహన్ సార్ తిప్పుకోవాలని అన్నారు. ఈ విలేకరుల మొలకలపల్లి పరుషరాముడు మాదిగ ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు, వర్మ మాదిగ ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా బండారి విష్ణు మాదిగ, అజయ్ మాదిగ కొమ్ము గోపాల్ మాదిగ, గడ్డమిది రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.


## గత పార్లమెంటు ఎన్నికల్లో మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం అన్యాయం

- తెలంగాణలో రాజ్యసభ స్థానాల్లో మాదిగలకు కేటాయించాలి
- ఎం ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ డిమాండ్




**మహబూబ్నగర్ జిల్లా : నగర నిజం మార్చి 2 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)** తెలంగాణ మహబూబ్నగర్ జిల్లా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు సోమవారం నాడు పాలమూరు యూనివర్సిటీలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన అనంతరం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ఎం ఎస్ ఎఫ్ యూనివర్సిటీ నాయకుడు పవన్ మాదిగ అధ్యక్షత వహించగా తెలంగాణలో ఉన్నటువంటి 17 లోక్సభ స్థానాల్లో గతంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీట్ అంటే ఒక్క సీటు కూడా మాదిగలకు కేటాయించలేదు కనీసం ఏప్రిల్ లో ఖాళీ అవుతున్నటువంటి రాజ్యసభలోనైనా ఒక్క సీటు కచ్చితంగా మాదిగలకు ఇవ్వాలని మాదిగల అస్తిత్వం మాదిగల గొంతును రాజ్యసభలో వినిపించేందుకు కాంగ్రెస్ అగ్ర నాయకత్వం సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే రేవంత్ రెడ్డి మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకోవాలని తెలంగాణలో అత్యధిక జనాభా కలిగినటువంటి మాదిగలు 12 శాతం ఉన్నారూ,కానీ 12 శాతం ఉన్నటువంటి మాదిగల తరఫున దేశంలో గొంతు ఎత్తడానికి కనీసం ఒక్క మాదిగ లేకపోవడం చాలా బాధాకరమ నిగతంలో కేసీఆర్ దళిత ముఖ్యమంత్రి చేస్తామని ఎలా మోసం చేసాడో మీరు కూడా అలా చేయొద్దని రేవంత్ రెడ్డి పలుమార్లు నేను మాదిగల ఓట్ల వల్లనే మందకృష్ణ మాదిగరి దగ్గర శిష్యరికం చేసిన వారి దగ్గర ఉన్న నాయకులు నాకోసం కష్టపడి పనిచేస్తే జెడ్పిటిసి స్థాయి నుంచి ఎంపీ ఎమ్మెల్సీ ముఖ్యమంత్రి వరకు అయ్యానని చెప్పిన రేవంత్ రెడ్డి కనీసం అలాంటి మాదిగలకు న్యాయం చేసి కృతజ్ఞత నిలుపుకోవాలని సందే కార్తీక్ మాదిగ కోరారు రాజ్యసభ సీటు మాదిగ కేటాయించకపోతే జరిగేటువంటి పరిణామలకు కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని ,కాంగ్రెస్ పార్టీ మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నాం కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు శ్రీనివాస్ మాదిగ యూనివర్సిటీ నాయకులు పవన్ మాదిగ ,శేఖర్ మాదిగ, శేఖర్ మాదిగ ,రవితేజ మాదిగ, పూజిత మాదిగ సంగీత మాదిగ ,గాయత్రి ,కీర్తి తదితరులు ఉన్నారు

## రక్తదానం ప్రాణ దానంతో సమానం







- అదనపు జిల్లా జడ్జి ప్రవీణ్ కుమార్
- ఇబ్రహీంపట్నం కోర్టులో రక్తదాన శిబిరం

**ఇబ్రహీంపట్నం, మార్చి 2 ( నగరనిజం ) :** రక్తదానం ప్రాణ దానంతో సమానం అని అదనపు జిల్లా జడ్జి ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం కోర్టులో బార్ అసోసియేషన్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో అదనపు జిల్లా జడ్జి ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తలసీమి అనే జెనెటిక్ డిసార్డర్ తో బాధపడుతున్న చిన్నారులకు కొన్ని రోజులు జీవితాన్ని ప్రసాదించడం వారిమీ అవుతామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల కొత్త రక్తం ఏర్పడి మనిషి ఆరోగ్యంగా ఉంటారన్నారు. బార్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం అధ్యక్షులు ముద్దం వెంకటేశం మాట్లాడుతూ.. మనం ఇచ్చే ప్రతి రక్తం బొట్టు ఒకరి జీవితం నిలబెడుతుందని, మనం ఇచ్చే ఈ రక్తం సక్రమంగా ఉపయోగపడే విధంగా ఈ సిక్కల్ సెల్ సొసైటీ కృషి చేస్తుందని చెప్పారు. వీలైనంత ఎక్కువ మంది రక్తం దానం చేసి తలసేమియా అనే జెనెటిక్ డిసార్డర్ బాధపడుతున్న చిన్నారులకు బాసటగా ఉందామని, వాళ్ళ జీవన ప్రమాణ స్థాయిని పెంచేందుకు కృషి చేద్దామని చెప్పారు. ఈ కార్యక్రమానికి శ్రీ హిందూ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ సహకారం అందించారని తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. సొసైటీ ప్రతినిధి దుర్గ మాట్లాడుతూ... మా ఈ సంస్థ ద్వారా 4750 మంది చిన్నారులకు ఉచితంగా మేము సేకరించిన రక్తాన్ని అందించి వారి జీవన ప్రమాణ స్థాయిని పెంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు, సీఐ మహేందర్ రెడ్డి, యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొని రక్తదానం చేశారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి కాని అందించడం జరుగుతుందని, యువత రక్తదానం చేసి ప్రాణదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 44 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు సీనియర్ సివిల్ రీటాలాల్ చందు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరిగే శ్రీనివాస్ కుమార్, ఉపాధ్యక్షులు భాస్కర్, లైబ్రరీ సెక్రెటరీ నిట్టు పాండు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామకృష్ణ, న్యాయవాదులు రఘునందన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అంజన్ రెడ్డి, అశోక్, జేపీ మహేందర్, రవీందర్ రెడ్డి, సుభాష్ చంద్రరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, బిక్షపతి, గణేష్, నారాయణరెడ్డి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ భూర నర్సయ్య గౌడ్‌కు శుభాకాంక్షల వెల్లువ

- నర్సయ్య గౌడ్ కు భారీ ఎత్తున శుభాకాంక్షలు తెలిపిన నేతలు
- బీజేపీ పార్టీకి ఆయన చూపుతున్న కార్యదక్షత ఆదర్శనీయం
- త్రిపుర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



**ఇబ్రహీంపట్నం, మార్చి 2 ( నగరనిజం ) :** భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ భూర నర్సయ్య గౌడ్ కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలు బొంగులూర్ కళ్లెం జంగారెడ్డి గార్డెన్ లో ఘనంగా జరిగాయి. ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా బీజేపీ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు డాక్టర్ భూర నర్సయ్య గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలం అందించి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఆయనను కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ, ప్రజల మన్ననలు పొందుతూ ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న డాక్టర్ భూర నర్సయ్య గౌడ్ ఆయుష్,ఆరోగ్యాలతో జీవించాలని పలువురు ఆకాంక్షించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, మాజీ ఎంపీగా, జనం మెచ్చిన నేతగా, బీజేపీ పార్టీకి పెద్ద దిక్కుగా ఉంటూ, ఆయన చూపుతున్న కార్యదక్షత ఆదర్శనీయమని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు ప్రజలకు అందించాలని ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారీ, బీజేపీ జిల్లా అధ్యక్షులు భూపాల్ రాజ్, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ రెడ్డి, కార్పొరేట్ నవజీవన్ రెడ్డి, సీనియర్ నాయకులు లచ్చిరెడ్డి, అర్జున్ రెడ్డి, మర్రిపల్లి అంజయ్య యాదవ్, ఎలిమినేటీ నర్సింహ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## పశ్చిమాసియాలో ఉద్రిక్తతతో సీఎం రేవంత్ అప్రమత్తం

**న్యూఢిల్లీ,మార్చి 2 ( నగరనిజం ) : :** పశ్చి మాసి యాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ పౌరుల కోసం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24x7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ సీనియ ర్ అధికారులు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో ఇ ప్పటికే నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను అంచనా వేస్తున్నారు.ఆయా దేశాల్లో నివసిస్తున్న, చిక్కుకున్న తెలంగాణ పౌరు లు, వారి కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న సమాచారాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ ప్రభుత్వం న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో 24 గంట ల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసింది.

# తుర్కగూడను అభివృద్ధిలో ' అగ్రగామిగా ' నిలుపుతాం





- అభివృద్ధి, సంక్షేమానికి అన్ని వేళలా ముందుంటా
- తుర్కగూడ గ్రామ సర్పంచ్ ఏనుగు నరేందర్ రెడ్డి
- రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన

**ఇబ్రహీంపట్నం, మార్చి 2 ( నగరనిజం ) :** తుర్కగూడ గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామని సర్పంచ్ ఏనుగు నరేందర్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం తుర్కగూడ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవనం, రూ.3 లక్షలతో ఎర్రగుంట, గ్రామంలో పైప్ లైన్ పనులకు గ్రామ సర్పంచ్ సర్పంచ్ ఏనుగు నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఏనుగు వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులతో కలిసి సోమవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏనుగు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... త్వరలో నూతన గ్రామపంచాయతీ భవనం పూర్తిచేసి అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి ఇంటికి త్రాగునీరు అందేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రధానంగా మౌలిక వసతుల కల్పనపై ప్రధానంగా దృష్టి పెట్టడం జరిగిందన్నారు. గ్రామంలో కనీస సౌకర్యాలకు కృషి చేస్తానని తెలిపారు. అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, త్రాగునీరు, వీధిలైట్లు, స్తంభాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే తమ ధ్యేయమని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు పోతున్నట్లు వివరించారు. ప్రజలంతా గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సాయ,శక్తులా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో సమిష్టిగా కృషి చేస్తానని తెలిపారు. గ్రామాన్ని అగ్రగామిగా నిలపడంలో తమ వంతు కీలకపాత్ర పోషిస్తానన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తేవాలని సూచించారు. అభివృద్ధికి, సంక్షేమానికి అన్ని వేళలా ముందుంటానని తెలిపారు. అందరి సహకారంతో గ్రామ సమగ్రభివృద్ధికి పాటుపడతానన్నారు. తుర్కగూడ గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగు వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు మద్దెల శ్రీకాంత్, దేరంగుల శ్రీనివాస్, మద్దెల జలంధర్, మంద పవన్ కుమార్, మంద పుష్పలత, ఏనుగు మంగమ్మ, వరికుప్పల కల్పన, గ్రామ పంచాయతీ కార్యదర్శి మనీషా, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వేణుగోపాల స్వామి కళ్యాణం





**రాయికల్ మార్చి 02 (నగర నిజం)** దైనందిన జీవితంలో అడుగడుగునా వచ్చే వివిధ కష్టనష్టాలను దూరం చేసే దైవంగా స్థానికులు విశ్వాసం వ్యక్తం చేసె జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చింతలూరు గ్రామంలో కొలువైన శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో ద్వి దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. జాతర మహోత్సవం జరిపారు. పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు కప్పగంటి మహేశ్ ,గోవర్ధనం గోపికృష్ణ తదితరులు స్వామి వారి కళ్యాణం ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు విశేషహోమం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి గ్రామసర్పంచ్ బానోత్ వనిత రమేష్,ఉప సర్పంచ్ నర్సయ్య , వార్డు సభ్యులు జాటోత్ రజిత బాబురావు,అల్లాల అజిత్,వొరుగంటి మోహన్ రావు, వోరుగంటి భూమారావు, వేంకటేశ్వర రావు దేవాలయం కమిటీ చైర్మన్ మక్కల సాయికుమార్ ఆలయకమిటీ సభ్యులు మండలం లోని రామాజిపేట ఒడ్డెలింగాపూర్, దావన్ పెల్లి వస్తాపూర్ ఆల్యానాయక్ తాండా ,మంక్యానాయక్ తాండా,తాట్లవాయి, ధర్మాజీపేట, మూటపెల్లి భూపతి పూర్ తదితర గ్రామాల సర్పంచులు ప్రజలు వచ్చి స్వామి వారి కళ్యాణం లో పాల్గొన్నారు . ఔదార్యం గల దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ చేశారు ఆలయసాంప్రదాయాలకు అనుగుణంగా పూజా కార్యక్రమాల్లో పలువురు పాల్గొన్నారు.

## పేదింటి గృహ నిర్మాణ దారులకు ఆసరాగా ఉంటా

- నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్
- కొమ్ము ఈశ్వర్ గృహ నిర్మాణానికి రూ.10 వేల సాయం



**ఇబ్రహీంపట్నం, మార్చి 2 ( నగరనిజం ) :** పేదింటి గృహ నిర్మాణ దారులకు ఆసరాగా ఉంటానని మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్ అన్నారు. సోమవారం యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన కొమ్ము ఈశ్వర్ గృహ నిర్మాణానికి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్ రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదింటి కుటుంబాలకు చేయూత నివ్వడమే తమ ధ్యేయమని అన్నారు. పేదింటి కుటుంబాలకు ఏదో ఓ రకంగా ఆసరాగా నిలుస్తానని పేర్కొన్నారు. తమ సంపాదనలో కొంత భాగం పేదవారికి ఖర్చు చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. పేద కుటుంబాలకు తమ వంతుగా అండగా నిలవడంలో ఎంతో సంతృప్తి కలుగుతుందన్నారు. పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే తమ కర్తవ్యమని అన్నారు. పేదింటి కుటుంబాలకు మానవతా దృక్పథంతో అండగా నిలవాలన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లవేళలా తాము అండగా నిలుస్తానని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం కొమ్ము ఈశ్వర్ కుటుంబ సభ్యులు డాక్టర్ రాజునాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీశైలం, వార్డు సభ్యులు యంజాల విజేత చంద్రకాంత్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పంది నర్సింహ, రాందాస్, మూలి జంగయ్య, రాజు, సురేష్, అనిల్, రాకేష్, చింటూ, తదితరులు పాల్గొన్నారు

## మెదక్‌లో జిల్లా కలెక్టర్‌కు టైపిస్ట్ కంకంప్యూటర్ ఆపరేటర్ల వినతి పత్రం

- సమస్యల పరిష్కారం కోరుతూ అధికారులను కలిసిన ఆపరేటర్లు
- వేతనాలు, ఉద్యోగ భద్రతపై ప్రభుత్వ దృష్టి సారించాలని విజ్ఞప్తి
- తమ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌ను కోరిన కంప్యూటర్ ఆపరేటర్లు
- మెదక్ జిల్లా కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్.



**మెదక్ బ్యూరో : నగర నిజం , మార్చి 02:** టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారం కోసం మెదక్ జిల్లా టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గౌరవ జిల్లా కలెక్టర్‌కు తమ సమస్యలను వివరించి వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆపరేటర్లు మాట్లాడుతూ చాలా కాలంగా తాము ఎదుర్కొంటున్న వేతనాలు, ఉద్యోగ భద్రత, సేవా నిబంధనలు వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. తమకు సరైన వేతనాలు చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లు ప్రభుత్వ కార్యాలయాల్లో కీలక సేవలు అందిస్తున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

- బంగారు శశి కుమార్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు



**ఎల్బీనగర్, మార్చి 2 (నగర నిజం):** బొంగుళూరులోని కల్లెం జంగారెడ్డి గార్డెన్స్‌లో డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బీజేపీ యువ నాయకుడు, న్యాయవాది బంగారు శశి కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు సేవలందిస్తున్నారని అభినందించారు. ఆయనకు మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో పాటు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## ప్రయివేట్ పాఠశాలలో అడ్మిషన్ల దందా నివారించాలి

- అకాడమిక్ ఇయర్ పూర్తి కాకుండానే పండుగల పేరిట వ్యాపారం
- ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్



**ఇబ్రహీంపట్నం, మార్చి 2 ( నగరనిజం ) :** అకాడమిక్ పూర్తి కాకుండానే ఉపాధ్యాయులకు టార్గెట్స్ కేటాయించి 'ఇంటి-ఇంటి అడ్మిషన్ క్యాంపియన్ ' నిర్వహిస్తున్న ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... టీచర్స్ ని సెల్స్ ఎంప్లాయీస్ గా మార్చిన స్కూల్స్ లో ఎక్కువ అడ్మిషన్స్ ఎవరు తీసుకువస్తే వారే స్కూల్ హెడ్ మాస్టర్ గా నియమిస్తామని హామీలు ఇస్తున్నారని అన్నారు. అడ్మిషన్స్ కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్న కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు సినిమా టికెట్స్ మాదిరిగా ముందస్తుగా అడ్మిషన్స్ తీసుకుంటున్నాయని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం కాక ముందే స్పెషల్ ఆఫర్ పేరుతో బ్యానర్లు, కరపత్రాలు హడావిడి చేస్తున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. వెంటనే స్కూల్ గుర్తింపు రద్దు చేయాలన్నారు. అలాగే కమిషన్ బ్రోకర్లతో అడ్మిషన్ చేయిస్తున్న వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## నోముల లక్ష్మమ్మ - పిచ్చయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

- టాప్ విద్యార్థులకు నగదు బహుమతులు ప్రకటించిన నోముల మహేష్




**వలిగొండ మార్చి 2( నగర నిజం)** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని దుప్పల్లి గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ రోజు విద్యార్థిని, విద్యార్థులకు నోముల లక్ష్మమ్మ - పిచ్చయ్య గార్ల జ్ఞాపకార్థం వారి మనవడు శ్రీ నోముల మహేష్ ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. రాబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు మరింత ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఈ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా రాబోయే 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు బహుమతులను కూడా ప్రకటించారు. ప్రథమ బహుమతిగా రూ.5,000/-, ద్వితీయ బహుమతిగా రూ.3,000/-, తృతీయ బహుమతిగా రూ.2,000/-లను అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులందరికీ పరీక్షల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జావిద్ పాషా , నోముల మహేష్ గౌడ్ , పల్సం లావణ్య నర్సయ్య పూర్వ విద్యార్థులు బొబ్బిలీ హరికృష్ణ బీసు హరిష్, గాదగోని భరత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పి విజయ పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నగరనిజం

3 మంగళవారం, మార్చి 2026

# దిల్ సుఖ్ నగర్ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు





**దిల్ సుఖ్ నగర్, మార్చి ,2 (నగర నిజం) :**దిల్ సుఖ్ నగర్ శాఖ శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజ్ఞాన ప్రదర్శనను ఘనంగా నిర్వహిఒచారు. 1928లో భారతీయ భౌతిక శాస్త్రవేత్త సి.వి. రామన్ రామన్ ప్రభావం ఆవిష్కరణను గుర్తుచేసుకుంటూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి డి ఆర్ డి ఓ శాస్త్రవేత్త వెంకట నరేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దిల్ సుఖ్ నగర్ జోన్ సహాయ ప్రధాన నిర్వాహకుడు వెంకట్ రెడ్డి, విద్యా సమన్వయకర్త జితేందర్, ప్రాథమిక విభాగ సమన్వయకర్త కామేశ్వరి, ప్రీ ప్రాథమిక విభాగ సమన్వయకర్త ప్రీతి విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. అతిథులు విద్యార్థులు రూపొందించిన వివిధ విజ్ఞాన నమూనాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రసంగించిన వెంకట్ రెడ్డి, శ్రీ చైతన్య విద్యార్థులు భవిష్యత్ తరాల శాస్త్రవేత్తలు, వైద్యులు, ఇంజినీర్లు కావాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు సృజనాత్మకతకు ప్రాధాన్యత ఇస్తూ పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు తమలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి మొత్తం 287 నమూనాలను రూపొందించారని పేర్కొన్నారు. ఎంబ్రియో అభివృద్ధి నమూనా, ద్రవ పీడన క్రేన్, ద్రవ పీడన వంతెన, భూకంప హెచ్చరిక పరికరం, చంద్రయాన్3, వర్షపు నీటి సంరక్షణ విధానం, మంచు ప్రపంచం, నీటి చక్రం, వాయు కాలుష్యం, కార్బన్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు వంటి నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీన్ సునీల్, పరిపాలన అధికారి మల్లేష్, ఐపీఎల్ ఇన్‌చార్జ్ పద్మజ, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ ప్రణీత, ప్రాథమిక విభాగ ఇన్‌చార్జ్ అన్నపూర్ణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## పెండింగ్ భూమి సమస్యకు చెక్ అంగన్‌వాడీ భవనానికి ఎమ్‌పీడీఓ శంకుస్థాపన



**వలిగొండ మార్చి 2( నగర నిజం)** ఈ రోజు గౌరవనీయ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ జి. జలందర్ రెడ్డి గారు పహిల్వాన్‌పూర్ గ్రామపంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి బి. కరుణాశ్రీ గారు, వార్డు సభ్యులు మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. గ్రామంలో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న భూమి సమస్యను ఎమ్‌పీడీఓ గారు అత్యంత వృత్తిపరంగా, ధైర్యంగా పరిష్కరించారు. ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించుకున్న ఆ భూమిని చట్టపరమైన అధికారాలతో తిరిగి స్వాధీనం చేసుకుని, అదే స్థలంలో అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సమస్యను సమర్థంగా పరిష్కరించిన విధానానికి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి ఇదే విధమైన మద్దతు అందించాలని వారు కోరారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రజా ప్రయోజనాల పరిరక్షణలో ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

## శంషాబాద్ ఎయిర్పోర్టులో రాహుల్ గాంధీకి ఘనంగా స్వాగతం పలికిన సీఎం రేవంత్ రెడ్డి

- కేసీ వేణుగోపాల్ తో కలిసి హైదరాబాద్ పర్యటనకు విచ్చేసిన రాహుల్ గాంధీ
- శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో వికారాబాద్ కు పయనం





**రాజేంద్రనగర్, మార్చి 2 (నగరనిజం ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ యువ నేత, పార్లమెంట్ లో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ హైదరాబాద్ చేరుకున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తో కలిసి ఢిల్లీ నుండి ఆదివారం నాడు హైదరాబాద్ చేరుకున్న రాహుల్ గాంధీకి శంషాబాద్ విమానాశ్రయంలో సీఎం రేవంత్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక హెలికాప్టర్ లో రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లాలో తలపెట్టిన పీఏసీ సమావేశానికి బయలుదేరి వెళ్లారు. రాహుల్ గాంధీ పర్యటన నేపథ్యంలో శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ ఆధ్వర్యంలో ఎయిర్పోర్ట్ వద్ద పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.


# నాగోల్ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సైన్స్ ప్రదర్శన







**నాగోల్, 2, మార్చి (నగర నిజం) :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగోల్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాస్త్రవేత్తలు పి. శ్రీనివాస్, ఆర్. మాధురి హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్ర నమూనాలను పరిశీలించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. శాస్త్ర విజ్ఞానం మన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని, చిన్ననాటి నుంచే పరిశోధనా తత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆలోచనా శక్తి, సృజనాత్మకత ప్రతిబింబించే విధంగా ప్రాజెక్టులు ఉన్నాయని ప్రశంసించారు.జోనల్ ఏజీఎం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీ చైతన్య యాజమాన్యం విద్యార్థులను శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ప్రదర్శనలో ఉంచిన పలు శాస్త్ర నమూనాలు, ప్రయోగాలు ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. కోఆర్డినేటర్ రఘువంశి, ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ కామేశ్వరి విద్యార్థులను అభినందించారు.ప్రిన్సిపల్ జిటి గోదాదేవి మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి కేంద్రీకరించి విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లే విధంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం వెంకట్ రెడ్డి, అకాడమీ కోఆర్డినేటర్ రఘువంశి, ప్రైమరీ కోఆర్డినేటర్ కామేశ్వరి, ప్రిన్సిపల్ జిటి గోదాదేవి, ఏవో క్రాంతి బాబు, డీన్ చైతన్య, సి ఇంచార్జ్ శ్రీధర్, ఐకాన్ ఇంచార్జ్ వెంకటేశ్వర్ రెడ్డి, ప్రైమరీ ఇంచార్జ్ సుధారాణి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సురేఖ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను అభినందించారు.



# మరింత పకడ్బందీగా విధులు నిర్వహించాలి





- సిబ్బందిని అభినందించిన కందుకూరు సీఐ కే సీతారామ్

**మహేశ్వరం మార్చి 02 ,(నగరనిజం) :** విధులను మరింత పకడ్బందీగా నిర్వహించాలని కందుకూరు సీఐ కే సీతారామ్ పేర్కొన్నారు.కందుకూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పెట్రోల్ మొబైల్ సిబ్బంది విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసలు అందుకున్నారు.పెట్రోల్ మొబైల్ ఇన్‌చార్జ్ వి. రాజు హెడ్ కానిస్టేబుల్, డ్రైవర్ ఎం. మధు (ఏఆర్‌పీసీ) కె. చరణ్ కుమార్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ సమిష్టిగా చాకచక్యంగా వ్యవహరించారు. వారి, అప్రమత్తత మరియు విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించడం ద్వారా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని.వారి సేవలను గుర్తిస్తూ సోమవారం సీఐ. సీతారామ్ సిబ్బందిని అభినందించి ప్రశంసాపత్రం మరియు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పోలీస్ సిబ్బంది ఇదే విధంగా కర్తవ్యనిష్ఠతో, క్రమశిక్షణతో పనిచేసి కందుకూరు పోలీస్ స్టేషన్‌కు మరియు పోలీస్ శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

# నూతన జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టు, ఎన్‌జీఓ నాయకులు

- బీసీ సంక్షేమ నిధులు విడుదల చేయాలని, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతి



**మెదక్ బ్యూరో:** నగర నిజం : మెదక్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతిమా సింగ్ ను జర్నలిస్టులు మరియు కేశవ్ అసోసియేషన్ ఎన్‌జీఓ అధ్యక్షులు నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి మెమంటో, పూల గుచ్ఛంతో సత్కరించారు.మెదక్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన రాహుల్ రాజ్ బదిలీ అయిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్‌ను రాష్ట్ర బీసీ సంఘం సెక్రెటరీ , కేశవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్‌జీఓ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు శివ గౌడ్, గడ్డం ప్రశాంత్ కుమార్ కలెక్టర్ ఛాంబర్‌లో ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిధులను త్వరితగతిన విడుదల చేయాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే కేశవ్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున గత 20 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అదేవిధంగా ఎన్‌జీఓలకు ప్రభుత్వ సహాయం అందించడంతో పాటు జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.



# గ్రామంలోని సమస్యలు పరిష్కరించండి

- సిరిగిరిపురం గ్రామ మాజీ సర్పంచ్ కాసుల సురేష్





**మహేశ్వరం మార్చి 02, (నగరనిజం) :** గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిరిగిరి పురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్ పేర్కొన్నారు. మహేశ్వరం మండలం సిరిగిరి పురం గ్రామంలో నెలకొన్న సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పలు వీధుల్లో పిచ్చి చెట్లు మొలిచి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు గ్రామంలో ఈత చెట్లను తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీకి సంబంధించిన ట్యాంకర్ మరమ్మతులకు నోచుకోవట్లేదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు.

# పేద మహిళ అంత్యక్రియలకు వెసో్స్, విశ్వంలో విలీనం సేవా ట్రస్టుల సహాయం




**హైదరాబాద్ మార్చ్ 2 (నగర నిజం న్యూస్ ):** వడ్రంగి పని జీవనాదరంగా చేసుకొని జీవిస్తున్న కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో నివాసం ఉంటూ తల్లిదండ్రులను పోగొట్టుకొని ఒంటరివాడైన వాడపల్లి శివ సాయి కి వేసో్స్ ట్రస్ట్ ,విశ్వంలో విలీనం సేవా ట్రస్ట్ 10,000 పదివేల రూపాయలు అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నాయి. ఇప్పటి వరకు ఆదా చేసుకున్న డబ్బు క్రిందటి నెల జరిగిన తండ్రి సంవత్సరీకానికి, ఆ పిదప తల్లి వైద్యానికి ఖర్చు చేయగా ఇప్పుడు తల్లి అంత్యక్రియలు పూర్తి చేయడానికి ఆర్థికంగా ఇబ్బందిగా ఉన్న పరిస్థితిలో శివ సాయి స్థానిక సంఘ నాయకుల ద్వారా వేసో్స్ ట్రస్ట్ మరియు విశ్వంలో విలీనం సేవా ట్రస్టులను సహాయం కోరాడు. స్పందించిన ఉభయ సేవా సంస్థలు సంయుక్తంగా ఆర్థిక సహాయాన్ని అందజేసాయి

# మాటల ప్రచారం కాదు అధికారిక ఉత్తర్వులు కావాలి

- పత్రికల ప్రకటనలు కాదు అధికారికంగా అమలు కావాలి
- అంగన్వాడీల ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించదానికి ప్రభుత్వం తప్పుడు ప్రకటనలు
- నిప్పులు చెరిగిన ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సిద్ధంరెడ్డి శివ శంకర్ రెడ్డి



**విజయవాడ మార్చ్ 2 (నగరనిజం న్యూస్ );** అంగన్వాడీ సిబ్బందికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం విజయవాడలో మహాధర్నా నిర్వహించారు. ఈ మహా ధర్నాకు మహాధర్నాకు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిన్చింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సిద్ధంరెడ్డి శివ శంకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు తమ న్యాయమైన హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తున్న సమయంలో, వారి డిమాండ్లు నెరవేరకముందే ప్రభుత్వం పత్రికల్లో ప్రచారం చేయించడాన్ని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్, సిద్ధంరెడ్డి శివ శంకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, సర్వీస్ బెనిఫిట్స్‌పై ఇప్పటివరకు ఎటువంటి అధికారిక జి.ఓ లేదా గెజిట్ నోటిఫికేషన్ విడుదల కాలేదు. అయినా సమస్యలు పరిష్కరించామన్నట్టుగా ప్రచారం చేయడం ప్రజలను, అంగన్వాడీలను తప్పుదోవ పట్టించడమేనని ఆయన దుయ్య బట్టారు. అంగన్వాడీ సిబ్బంది గర్భిణీ స్త్రీలు, బాలింతల పర్యవేక్షణ, చిన్నారులకు పోషకాహార పంపిణీ, ప్రీ-స్కూల్ విద్య, ఇంటింటి సర్వేలు, డేటా నిర్వహణ, ఆరోగ్య & టీకా కార్యక్రమాల సమన్వయం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఎన్నికల విధులు, విపత్తుల సమయంలో సేవలు ఇంత విస్తృతమైన సేవలు అందిస్తున్నప్పటికీ, వారి వేతనాలు తక్కువ స్థాయిలో ఉండటం అన్యాయమన్నారు. మాటల ప్రచారం కాదు అధికారిక ఉత్తర్వులు కావాలి. పత్రికల ప్రకటనలు కాదు భూమిపై అమలు కావాలని డిమాండ్ చేసారు. 1. అంగన్వాడీ వర్కర్లకు ₹26,000 కనీస జీతం వెంటనే అమలు చేయాలి. 2. అంగన్వాడీ హెల్పర్లకు ₹20,000 జీతం నిర్ధారించాలి. 3. శాశ్వత ఉద్యోగ హోదా కల్పించాలి. 4. పెన్షన్, ఈఎస్ఐ, మెడికల్ సదుపాయాలు కల్పించాలి. 5. పదోన్నతులు, సర్వీస్ బెనిఫిట్స్ స్పష్టంగా ప్రకటించాలి. 6. పై అంశాలన్నింటిపై తక్షణమే అధికారిక జి.ఓ విడుదల చేయాలి. రాష్ట్రంలో అనేక చోట్ల అంగన్వాడీ సెంటర్లకు స్వంత భవనాలు లేవు అటువంటి ప్రాంతాల్లో తక్షణమే కొత్త భవనాలు నిర్మించాలి. శిధిలావస్థలో ఉండి వాడుకలో లేని భవనాలను వెంటనే పునర్నిర్మించాలి / నిర్మాణం పూర్తి చేయాలి. ప్రతి అంగన్వాడీ సెంటర్‌కు తాగునీరు, మరుగుదొడ్లు, వంటగది, భద్రతా సదుపాయాలు కల్పించాలి. చిన్నారుల భద్రత, మహిళల సేవలను దృష్టిలో ఉంచుకుని ఈ పనులు తక్షణమే చేపట్టాలి. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు న్యాయం జరగకపోతే, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతుంది. ఈ కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ స్టేట్ జనరల్ సెక్రటరీ జాలాది చంద్రనంద్ ,పార్టీ రాష్ట్ర మరియు జిల్లా స్థాయి నాయకులు,అంగన్వాడీ వర్కర్ల యూనియన్ నాయకులుఇతర యూనియన్ ప్రతినిధులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెడీమిక్స్ ప్లాంట్లపై రెవెన్యూ అధికారుల దాడులు





- కొత్వాల్ గూడ వద్ద నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న రెడీమిక్స్ ప్లాంట్లను సీజ్ చేసిన అధికార యంత్రాంగం
- శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ ఆదేశాలతో దాడులు నిర్వహించిన రెవెన్యూ యంత్రాంగం

**రాజేంద్రనగర్, మార్చి 2 (నగరనిజం ప్రతినిధి):** గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని కొత్వాల్ గూడ వద్ద అక్రమంగా కొనసాగుతున్న రెడీమిక్స్ ప్లాంట్లపై రెవెన్యూ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. అనుమతులు లేకుండా కొనసాగుతున్న రెడీమిక్స్ ప్లాంట్ల యజమానులకు నోటీసులు జారీ చేసిన అధికారులు.... వాటిని సీజ్ చేశారు. శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ ఆదేశాల మేరకు సోమవారం నాడు రంగంలోకి దిగిన రెవెన్యూ అధికార యంత్రాంగం.... మెరుపు దాడులు నిర్వహించి రెడీమిక్స్ ప్లాంట్లను మూసివేసారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని కొత్వాల్ గూడ ఔటర్ రింగ్ రోడ్డు పక్కన జీవో ట్రిబుల్ వన్ నిబంధనలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున రెడీమిక్స్ ప్లాంట్లను నెలకొల్పారు. జీవో ట్రిబుల్ వన్ నిబంధనలు నేపథ్యంలో జంట జలాశయాల పరిరక్షణ కోసం ఇక్కడ క్రషర్ మిషన్లను గతంలో మూసివేశారు. ఇదిలా ఉండగా కొందరు రాజకీయ పలుకుబడి ఉన్న బడా వ్యాపారాలు వ్యాపారులు హిమాయత్ సాగర్ పరిసర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున రెడీమిక్స్ ప్లాంట్లను నెలకొల్పారు. వీటివల్ల జంట జలాశయమైన హిమాయత్ సాగర్ కలుషితం కావడంతో పాటు పరిసర ప్రాంతాలన్నీ కలుషితమవుతున్నాయి. ఈ నేపథ్యంలో శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ ఆదేశాల మేరకు రెవెన్యూ యంత్రాంగం సోమవారం నాడు కొత్వాల్ గూడ పరిధిలో మెరుపు దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న రెడీమిక్స్ ప్లాంట్ల యజమానులకు నోటీసులు జారీ చేయడంతో పాటు వాటిని అక్కడికక్కడే సీజ్ చేశారు.

**నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు - ఎమ్మార్వో రవీందర్ దత్**

జీవో 111 నిబంధనలకు విరుద్ధంగా శంషాబాద్ పరిధిలో ఎక్కడైనా రెడీమిక్స్ ప్లాంట్లను కొనసాగిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో రవీందర్ దత్ హెచ్చరించారు. కొత్వాల్ గూడ వద్ద హిమాయత్ సాగర్ పరిసర ప్రాంతాల్లో కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా రెడీమిక్స్ ప్లాంట్లను ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత ప్లాంట్ల యజమానులకు నోటీసులు జారీ చేసి వాటిని సీజ్ చేయడం జరిగిందని ఎమ్మార్వో రవీందర్ దత్ వెల్లడించారు.



# భయాన్ని వీడితే భవిష్యత్తు మీదే- కత్తుల ప్రణయ్





- శంషాబాద్‌లో విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్
- టాలెంట్ టెస్ట్ పేపర్ విడుదల చేసిన ఎస్సై అశోక్ వర్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కత్తుల ప్రణయ్
- టాలెంట్ టెస్టులో పాల్గొన్న 800 మంది విద్యార్థులు

**రాజేంద్రనగర్, మార్చి 2 (నగరనిజం ప్రతినిధి):** పదవ తరగతి బోర్డు ఎగ్జామ్ రాయబోతున్న విద్యార్థులు మనసులో భయాన్ని దూరం చేసుకోవాలని, అప్పుడే విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు కత్తుల ప్రణయ్ అభిప్రాయపడ్డారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఎస్ఎఫ్ఐ నిరంతరం కృషి చేస్తుందని ప్రణయ్ స్పష్టం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ సర్కిల్ పరిధిలోని శంషాబాద్ లో సోమవారం నాడు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ మేరకు శంషాబాద్ లోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 800 మంది విద్యార్థులు టాలెంట్ టెస్టులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కత్తుల ప్రణయ్, శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ ఎస్ఐ అశోక్ వర్మ తో పాటు అకాంప్లిష్ కళాశాల చైర్మన్ దేవరపల్లి బుచ్చిరెడ్డి, భార్గవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ వర్మ చేతుల మీదుగా 10వ తరగతి పరీక్ష రాయబోతున్న విద్యార్థుల కోసం టాలెంట్ టెస్ట్ పేపర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కత్తుల ప్రణయ్.... ఎస్ఎఫ్ఐ అంటే విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే కాదు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం లక్ష్యంగా పెట్టుకుంటుందని చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి ఏటా పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. బోర్డు ఎగ్జామ్ రాయబోతున్న విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టడానికి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు మనసులో భయాన్ని దూరం చేసుకుంటే పరీక్షలు బాగా రాయగలుగుతారని కత్తుల ప్రణయ్ అభిప్రాయపడ్డారు. బోర్డు ఎగ్జామ్ రాయబోతున్న విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టడమే ఎస్ఎఫ్ఐ లక్ష్యమన్నారు.

**విద్యార్థుల కోసం ఎస్ఎఫ్ఐ చేస్తున్న కృషి అభినందనీయం : ఎస్సై అశోక్ వర్మ**

ఎస్సై అశోక్ వర్మ మాట్లాడుతూ.... పదవ తరగతి బోర్డు ఎగ్జామ్స్ రాబోతున్న విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టడానికి ఎస్ఎఫ్ఐ చేస్తున్న కృషిని అభినందించారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగించే ఎస్ఎఫ్ఐ.... వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మనసులో దాగి ఉన్న భయాన్ని దూరం చేసుకోవాలని అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతారని ఎస్సై అశోక్ వర్మ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎస్సై అశోక్ వర్మ సూచించారు. అకాంప్లిష్ కళాశాల చైర్మన్ దేవరపల్లి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.....విద్యార్థులకు భయమే ప్రధాన శత్రువు అని పేర్కొన్నారు. బోర్డు ఎగ్జామ్ రాయపోతున్న విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టి వారిని పరీక్షలకు సిద్ధం చేస్తున్న ఎస్ఎఫ్ఐ కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు చందూగౌడ్, తరుణ్, చరణ్, సతీష్, తనిష్క్, కౌశిక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.






# మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఎల్బీనగర్, మార్చి 2 (నగర నిజం):** వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా బి.కె.ఎస్ పార్క్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కుంచ సాయి కిరణ్, విశ్వనాథ్ యాదవ్, చింతి, నరసింహ రెడ్డి, రామ్ రెడ్డి, వినోద్, సందీప్, సమర్త్ తదితరులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో





హిల్ కాలనీ వాసులు కూడా పాల్గొని రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE